**విలేకరులు కావలెను**
రెండు తెలుగు రాష్ట్రాలలో
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
పి. శ్రీనివాస్, ఎడిటర్
సెల్ : 9032950930, 9848950930

APTEL/25/A2421

# నా అన్వేషణ
తెలుగు దినపత్రిక నా నిఘా

ఎడిటర్ : పెంకే శ్రీనివాస్ - 9848950930, 9032950930 Email : naaanveshananaanigha@gmail.com




సంపుటి : 01 | సంచిక :232 | Published from : Rajamahendravaram | Circulated in East Godavari, West Godavari, Krishna, Guntur, Visakha, Chitturu, Prakasam | పేజీలు : 4 | వెల : 2/- | 20 అక్టోబర్ 2026 మంగళవారం




# వైసీపీ నేతలది ఉన్మాదం!

## అభివృద్ధిని ఓర్వలేకే రోడ్లను తవ్వుతున్నారు - మీడియా సమావేశంలో టిడిపి అధినేత, సీఎం చంద్రబాబు

అమరావతి, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : కూటమి పార్టీలది ప్రజాస్వామ్య అజెండా అయితే, గొడ్డలి పార్టీది హింసా విధానమని, స్థానిక ఎన్నికలతో స్థానిక నాయకత్వం బలపడుతుందని, ఈ ఎన్నికల్లోనూ ఎన్డీఏ గెలిస్తే రాష్ట్రం అభివృద్ధి దూసుకెళ్తుందని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించి, ప్రజలకు మరింత మెరుగ్గా సేవలందించే లక్ష్యంతో అభ్యర్థుల ఎంపిక చేపట్టామన్నారు. ఎన్నడూ లేనంత కసరత్తు చేస్తున్నామని తెలిపారు. పట్టణ స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై ఎలాంటి కసరత్తు చేశామో గ్రామీణ స్థానిక ఎన్నికల్లోనూ అదే స్థాయిలో కసరత్తు చేస్తున్నామని తెలిపారు. పట్టణ స్థానిక ఎన్నికల్లో ఆయారాం, గయారాం సంస్కృతికి చెల్లుచీటి పాడి మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానం తెచ్చామన్నారు. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభీష్టానికి ప్రాధాన్యమిస్తూ సోషల్ రీ-ఇంజనీరింగ్ చేపట్టామని వెల్లడించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 63.6 శాతం స్థానాలు కేటాయించగా, ఒక్క బీసీలకే 35 శాతానికి పైగా సీట్లు

తరువాయి 2వ పేజీలో



### పల్లె పండుగ రోడ్డు ధ్వంసంపై
# డిప్యూటీ సీఎం పవన్ సీరియస్



## రెవెన్యూ రికవరీకి ఆదేశం

అమరావతి, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలో 'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా కొత్తగా నిర్మించిన రహదారిని ధ్వంసం చేసిన ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను, ప్రజాధనంతో నిర్మించిన మౌలిక వసతులను ధ్వంసం చేసే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆస్తికి నష్టం వాటిల్లినందున, నిందితులపై వెంటనే 'రెవెన్యూ రికవరీ యాక్ట్' ప్రయోగించి చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేక గొడ్డలి పార్టీ నేతలు రోడ్లు సైతం తవ్వుతూ విధ్వంసానికి దిగుతున్నారని సీఎం మండిపడ్డారు. గొడ్డలి పార్టీ నేతలు ఉన్మాదుల్లా తయారై శాడిస్టుల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు పలుమార్లు కోర్టులను ఆశ్రయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గొడ్డలి పార్టీ చేసిన తప్పులను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని స్పష్టం చేశారు. ఒకప్పుడు ఫ్యాక్షన్ రాజకీయాలతో సామాన్య ప్రజలు నలిగిపోయిన రాయలసీమ ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఎదుగుతోందని చంద్రబాబు తెలిపారు. 'రాయలసీమ రైజింగ్' నినాదంతో ఈ ప్రాంతాన్ని మళ్లీ రత్నాల సీమగా మారుస్తున్నామని చెప్పారు. అభివృద్ధికి నమూనాగా, దేశానికే ఆదర్శంగా రాయలసీమ వృద్ధి చెందుతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**కొత్త రోడ్డును దున్నేసిన వైనం :** తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిధిలోని అనంతసముద్రం గ్రామం నుంచి పాపక్కగారిపల్లె వెళ్లే మార్గంలో కూటమి ప్రభుత్వం ఇటీవల బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టింది. పల్లె

తరువాయి 2వ పేజీలో

# రామచంద్రపురం అభివృద్ధిపై కూటమి దృష్టి

## చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుకు మద్దతుగా మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రచారం





రామచంద్రపురం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించేందుకు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు 32 వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 4, 22వ వార్డుల్లో పర్యటిస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టారు. ఈ సందర్భంగా మేడిశెట్టి శేషారావు రాజకీయ అనుభవం, ప్రజా సమస్యలపై అవగాహన, పట్టణ అభివృద్ధిపై ఉన్న అనుభవాన్ని మంత్రి ప్రస్తావించారు. రామచంద్రపురం మున్సిపాలిటీ మరింత అభివృద్ధి

తరువాయి 2వ పేజీలో

# ఏపీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**659 జెడ్పీటీసీ, 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు..**

**2.81 కోట్ల మంది ఓటర్లు - 35,333 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు..**

**19,152 కేంద్రాలు సున్నిత, అత్యంత సున్నితమైనవిగా గుర్తింపు**




విజయవాడ, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లా ప్రజా పరిషత్‌ల పరిధిలో 659 జెడ్పీటీసీ స్థానాలకు, 659 మండల ప్రజా పరిషత్‌ల పరిధిలో 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఈ మేరకు సోమవారం విజయవాడలో నిర్వహించిన

తరువాయి 2వ పేజీలో






# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా.. సీసీటీవీలతో పర్యవేక్షణ**

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి**

**కలెక్టర్ డాక్టర్ ఆర్. మహేష్ కుమార్**



అమలాపురం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్. మహేష్ కుమార్ హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళి అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయం నుంచి సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠా, ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ మల్లికార్జున, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజకుమారి పాల్గొని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల నిర్వహణ, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, ఎన్నికల పర్యవేక్షణ తదితర అంశాలపై చర్చించారు.

### నామినేషన్ల ప్రక్రియపై ప్రత్యేక పర్యవేక్షణ

జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

### సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు పోలీసు బందోబస్తును పటిష్ఠం చేయాలని సూచించారు. సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్ నైడియా దేవి, జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వసంత మాధవి, జిల్లా పంచాయతీ అధికారి శాంతి కుమారి, రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ ఆర్.ఆర్. రాజు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం మున్సిపల్ ఎన్నికలపై వైఎస్సార్‌సీపీ దృష్టి

**నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులతో డాక్టర్ పినిపే శ్రీకాంత్ సమావేశం**



అమలాపురం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : అమలాపురం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులతో ఆ పార్టీ అమలాపురం నియోజకవర్గ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ సమావేశమయ్యారు. భట్నవిల్లిలోని వైఎస్సార్‌సీపీ క్యాంప్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాల నిర్వహణ, అభ్యర్థుల మధ్య సమన్వయం తదితర అంశాలపై సమీక్షించారు. ఎన్నికల నిబంధనలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటిస్తూ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. పార్టీ అభ్యర్థులు సమన్వయంతో ముందుకు సాగుతూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి దూడల విరీతాదేవి ప్రతి వార్డులో పర్యటించేలా ప్రచార కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, వంటెద్దు వెంకన్నాయుడు, అమలాపురం ఎన్నికల పరిశీలకులు కటకంశెట్టి ఆదిత్య, పట్టణ అధ్యక్షుడు సంసాని నాని, మట్టపర్తి నాగేంద్ర తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీల అమలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం

**'చెప్పాం.. చేస్తున్నాం' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



కొత్తపేట, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 'చెప్పాం.. చేస్తున్నాం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో సోమవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అక్టోబర్ 19 నుంచి 27వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఈ ప్రచార కార్యక్రమాన్ని కొత్తపేట నియోజకవర్గంలోనూ ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ వంటి అంశాలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం, మిగిలిన హామీల అమలుకు కృషి చేయడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలో ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# మాధురి ఫైర్ వర్క్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**నూతన వ్యాపార సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు.. వ్యాపార రంగంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్ష**





అశ్వారావుపేట, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన మాధురి ఫైర్ వర్క్స్ షాప్‌ను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపార రంగంలో మంచి గుర్తింపు సాధించి, దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగించాలని సూచించారు. అశ్వారావుపేట ప్రాంతంలో నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటు కావడం స్థానిక వ్యాపార కార్యకలాపాల విస్తరణకు దోహదపడుతుందని పేర్కొన్నారుఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ కంచర్ల భాస్కర్ రావు, తుమ్మ రాంబాబు, జూపల్లి ప్రమోద్, శీమకుర్తి వెంకటేశ్వరరావు, కాసాని పద్మశేఖర్, తహసీల్దార్ దాసరి కిషోర్, ఎస్‌హెచ్‌ఓ, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, పాశం రామారావు, తోకల హరీష్, మద్దు సత్యనారాయణ (ఐరన్ షాప్), కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ జల్లిపల్లి దేవరాజు, షాప్ నిర్వాహకులు మాధురి మధు మానుకోట, మాధురి జీవన్ మానుకోటతో పాటు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## పోలవరంలో 12 జెడ్పీటీసీ, 101 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు

**ఈ నెల 21 నుంచి నామినేషన్ల స్వీకరణ**

రంపచోడవరం, అక్టోబర్ 19: పోలవరం జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. జిల్లాలోని 12 మండలాల్లో 12 జెడ్పీటీసీ, 101 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 21 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 2,78,545 మంది ఓటర్లు ఉండగా, వారిలో 1,32,408 మంది పురుషులు, 1,46,121 మంది మహిళలు, 16 మంది ఇతరులు ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అధికారులు, సిబ్బంది, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిమితి రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలుగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

# అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారికి వెండి కానుక..

**రూ.1.30 లక్షల విలువైన 580 గ్రాముల వెండి పళ్లెం బహూకరణ - అన్నప్రసాద ట్రస్ట్‌కు రూ.91,348 విరాళాల సమర్పణ**



అయినవిల్లి, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలంలోని ప్రసిద్ధ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి కానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీ విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్‌కు విరాళాలు అందజేసి తమ భక్తిని చాటుకున్నారు. భీమవరం వాస్తవ్యులు పున్నం వెంకట శ్రీనివాస్ (శ్రీకర్ జ్యువెలర్స్) కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని, రూ.1,30,000 విలువైన 580 గ్రాముల వెండి ఏనుగు పాదాలు కలిగిన పళ్లెంను స్వామివారికి బహూకరించారు. అమలాపురం, బండారులంక వాస్తవ్యులు ఎక్కల భాస్కర వీర్రాజు సూర్య నాగ లక్ష్మి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాద ట్రస్ట్‌కు రూ.51,116 విరాళంగా అందజేశారు. అలాగే, జగ్గంపేట గ్రామానికి చెందిన మాతంశెట్టి సీత రామ నాగ కుమారి రూ.10,116, రాజమండ్రికి చెందిన పింగళ రవి కుమార్, రాజేశ్వరి దంపతులు రూ.10,116 విరాళంగా సమర్పించారు. విశాఖపట్నం వాస్తవ్యులు గురుగుబెల్లి వి.ఎల్.ఎన్. రావు రూ.10,000, కాకినాడ వాస్తవ్యులు పట్నాల వెంకట లక్ష్మి రూ.10,000 చొప్పున శ్రీ విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్‌కు విరాళాలు అందజేశారు. స్వామివారికి వెండి కానుక సమర్పించిన పున్నం వెంకట శ్రీనివాస్‌తో పాటు అన్నప్రసాద ట్రస్ట్‌కు విరాళాలు అందించిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. శేషవస్త్రాలతో సత్కరించి, స్వామివారి చిత్రపటాలను అందించారు. ఈ సందర్భంగా భక్తులను ఆలయ కార్యనిర్వహణాధికారి అభినందించారు. శ్రీ విఘ్నేశ్వర స్వామివారి దర్శనంతో పాటు ఆలయానికి కానుకలు సమర్పించడం, అన్నప్రసాద ట్రస్ట్‌కు విరాళాలు అందించడం ద్వారా భక్తులు తమ ఆధ్యాత్మిక భక్తిని, సేవాభావాన్ని చాటుకున్నారు.

# వానపల్లిలో టీడీపీలోకి 250 మందికి పైగా చేరికలు

**వైసీపీని వీడి టీడీపీలో చేరిన పలువురు మహిళలు, యువకులు, పెద్దలు - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమక్షంలో పార్టీలో చేరికలు**



కొత్తపేట, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా 250 మందికి పైగా మహిళలు, యువకులు, పెద్దలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమక్షంలో టీడీపీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అమలు, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనాలు అందించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. వానపల్లి గ్రామం నుంచి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. టీడీపీలో చేరిన వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేపడుతున్న అభివృద్ధి పనులు, కూటమి ప్రభుత్వ పాలన పట్ల ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌తోనే సమగ్ర అభివృద్ధికి అవకాశం!

**మండపేట మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమన్వయంతో పనిచేయాలి**

**మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వేగుళ్ల అజయ్ కుమార్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫారాల అందజేత**





మండపేట, అక్టోబర్ 19: మండపేట మున్సిపాలిటీలో రానున్న ఎన్నికలకు సంబంధించి తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు స్థానిక సంస్థల్లోనూ సమన్వయంతో పాలన సాగితే అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు. మండపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుతో కలిసి బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత, వార్డుల వారీగా ప్రచార నిర్వహణ, పార్టీ శ్రేణుల సమన్వయం, స్థానిక సమస్యలపై ప్రజలతో చర్చించాల్సిన అంశాలపై నాయకులతో సమీక్షించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి వార్డులో స్థానిక పరిస్థితులను, ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని కార్యాచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని సమావేశంలో చర్చించారు. కూటమి పార్టీల నాయకులు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, కార్యకర్తల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. పట్టణంలో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రజలకు అందుబాటులో ఉండే స్థానిక పాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమర్థవంతమైన సమన్వయం, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడటం వంటి అంశాలపై దృష్టి సారించాలని నాయకులకు సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు, వారి సమస్యలను సంబంధిత వేదికలపై ప్రస్తావించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న నేపథ్యంలో స్థానిక సంస్థల్లోనూ కూటమికి ప్రాతినిధ్యం లభిస్తే ప్రభుత్వాల మధ్య సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందనే అభిప్రాయాన్ని బొడ్డు వెంకటరమణ చౌదరి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వేగుళ్ల అజయ్ కుమార్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులకు పార్టీ బీ-ఫారాలను అందజేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలది ఉన్మాదం

(మొదటి పేజీ తరువాయి) ఇచ్చి పెద్దపీట వేశామన్నారు. విద్యావంతులు, యువత, మహిళలు, పార్టీకి సేవలందించిన వారికే టికెట్లు ఇచ్చామని, ఒక్కో మేయర్ స్థానాన్ని ఒక్కో సామాజిక వర్గానికి కేటాయించామని తెలిపారు.

2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్, తాను కలిసి ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ నేతలు రోడ్లు సైతం తవ్వుతూ విధ్వంసానికి దిగుతున్నారని సీఎం చంద్రబాబు వైసీపీ పై మండిపడ్డారు. మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు పలుమార్లు కోర్టులను ఆశ్రయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గొడ్డలి పార్టీ చేసిన తప్పులను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని స్పష్టం చేశారు. ఒకప్పుడు ఫ్యాక్షన్ రాజకీయాలతో సామాన్య ప్రజలు నలిగిపోయిన రాయలసీమ ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ హబ్గా ఎదుగుతోందని తెలిపారు. రాయలసీమ రైజింగ్ నినాదంతో ఈ ప్రాంతాన్ని మళ్లీ రత్నాల సీమగా మారుస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి నమూనాగా, దేశానికే ఆదర్శంగా రాయలసీమ వృద్ధి చెందుతోందని వెల్లడించారు. ఒకప్పుడు ఫ్యాక్షనిజానికి పేరొందిన రాయలసీమ ఇప్పుడు అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని సీమలో తాజా మార్పులను చూసి అందరు అసూయపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెక్కలపేరుతో ముందుకువెళ్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు

# పల్లె పండుగ రోడ్డు ధ్వంసంపై

(మొదటి పేజీ తరువాయి) పండుగ కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.4.75 కోట్ల వ్యయంతో నాలుగు కిలోమీటర్ల మేర ఈ రహదారిని అభివృద్ధి చేశారు. అయితే, ఆ రోడ్డు వెళ్లే మార్గంలో తన పొలం ఉందని స్థానిక వైఎస్సార్సీపీ నాయకుడు సుబ్బారెడ్డి రోడ్డు పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అధికారులు, స్థానిక నాయకులు ఆయనకు సర్దిచెప్పి మొత్తానికి రోడ్డు పనులను వారం క్రితం పూర్తి చేయించారు. కొత్తగా వేసిన రోడ్డును ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేయడం పట్ల స్థానిక గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాధనంతో నిర్మించిన రోడ్డును పాడు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిన్నరెడ్డప్ప తెలిపారు. డిప్యూటీ సీఎం స్వయంగా ఈ ఘటనపై స్పందించి రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద చర్యలకు ఆదేశించారు.

# రామచంద్రపురం అభివృద్ధిపై కూటమి దృష్టి

(మొదటి పేజీ తరువాయి) చెందేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో తనకు 8,500 ఓట్ల మెజారిటీ లభించిందని మంత్రి గుర్తుచేశారు. మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థంగా ముందుకు సాగేందుకు స్థానిక సంస్థల్లో సమన్వయంతో కూడిన పాలన అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు వార్డుల నుంచి పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు తెలియజేయాలని కోరారు.

### పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా: మేడిశెట్టి శేషారావు

రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు తనకు అవకాశం కల్పించి సేవ చేసే బాధ్యతను అప్పగించాలని కోరారు. అంతకుముందు పట్టణంలోని పలువురు ప్రముఖులను వ్యక్తిగతంగా కలిసి తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఆయా వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు..

(మొదటి పేజీ తరువాయి) మీడియా సమావేశంలో ఎన్నికల వివరాలను ప్రకటించారు. రాష్ట్రంలో మొత్తం 663 జెడ్పీటీసీ స్థానాలకు గాను నాలుగు, 9,858 ఎంపీటీసీ స్థానాలకు గాను 29 స్థానాలకు ఈసారి ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. అమరావతి ప్రాంతంలోని నాలుగు మండలాలను మినహాయించి మిగిలిన 659 మండలాల్లో ఎన్నికల ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు.

### 2.81 కోట్ల మంది ఓటర్లు

ఈ ఎన్నికల్లో మొత్తం 2,81,34,518 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1,38,53,807 మంది పురుషులు, 1,42,79,285 మంది మహిళలు ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఓటర్ల జాబితాల ప్రచురణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, రిజర్వేషన్ల ఖరారు, గెజిట్ ప్రచురణ వంటి ముందస్తు ప్రక్రియలను పూర్తిచేసినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు వెంకట రామకృష్ణ తేజ తెలిపారు.

# పాదగయ క్షేత్రంలో అలరించిన బుర్రకథ



పిఠాపురం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : పిఠాపురం పట్నం పాదగయ క్షేత్రం నందు దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ ద్విభాష్యం సుబ్రహ్మణ్య శర్మ నేతృత్వంలో ఆలయ అర్చకులు, వేదపండితులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం పిఠాపురంలోని ప్రసిద్ధ పాదగయా క్షేత్రం శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన బుర్ర కథ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. దేవ స్థానం సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, దూబచర్లకు చెందిన శ్రీశారద బుర్రకథ బృందం, కథకులు దుర్గాప్రసాద్ నేతృత్వంలో పాదగయ క్షేత్రం మహత్యం గురించి బుర్రకథ నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతా వరణాన్ని నెలకొల్పారు. భక్తులు ఆసక్తిగా తిలకించి ఆనందించారు. కార్యక్రమం అనంతరం కళాకారులందరినీ కార్యనిర్వ హణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవస్థానం తరపున ఘనంగా సన్మానించారు. ఆలయ వేదపండితులు కళాకారులకు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను దేవస్థానం సూపరింటెండెంట్ బొల్లం వీరభద్రరావు, పెంటపాటి సత్తిరాజు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కొప్పిశెట్టి దత్తాత్రేయ పర్యవేక్షించారు.

# మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన అదనపు ఎస్పీ మహేంద్ర మత్తే**



రామచంద్రపురం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : స్థానిక మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు జరగకుండా, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) మహేంద్ర మత్తే శనివారం రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలోని నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంతో పాటు స్టీల్ వెల్‌పేట, బ్రాడీపేట వార్డుల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. అలాగే ఇందిరా గాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అన్ని రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు, వారి అనుచరులు తప్పనిసరిగా పాటించాలని అదనపు ఎస్పీ సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని, నామినేషన్ దాఖలు చేసేందుకు ముగ్గురికి మించి రావద్దని స్పష్టం చేశారు. నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో రామచంద్రపురం డీఎస్పీ ఎం. శేషు, ఎస్సీ రామచంద్రపురం సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. నాగేశ్వరరావు, ద్రాక్షారామ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం. లక్ష్మణ్, పామర్రు సబ్ ఇన్‌స్పెక్టర్ సోమేంద్రతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దేవి అమ్మవారి ఆలయంలో వైభవంగా దుర్గా చండీ హోమం

**తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు.. మహానవమి సందర్భంగా పాల్గొన్న భక్తులు**





అనపర్తి నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : అనపర్తి మండలం రామవరం గ్రామంలోని చెరువు వీధిలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ దేవి అమ్మవారి ఆలయంలో 59వ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు దుర్గా చండీ హోమ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు చెళ్ళపిళ్ళ త్రిమూర్తి శర్మ కుమారులు వెంకట శాస్త్రి, పవన్ శర్మల ఆధ్వర్యంలో ప్రతిరోజూ విశేష పూజలు, చండీ హోమం నిర్వహించారు. మహానవమి సందర్భంగా తొమ్మిదవ రోజు నిర్వహించిన చండీ హోమంలో గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లిడి సురేంద్ర రెడ్డి దంపతులు, రామవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మండ సతీష్ రెడ్డి దంపతులు, పూర్వపు శివాలయ కమిటీ చైర్మన్ నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి (చిన్నబ్బి) దంపతులు తదితర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

**దేవీ నవరాత్రుల సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై అమ్మవారి దర్శనం**



అనపర్తి నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : దేవీ నవరాత్రుల సందర్భంగా ఆదివారం విజయవాడ లోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారితో పాటు రాజమహేంద్రవరం లోని గౌతమ్ యూరాలజీ అండ్ కిడ్నీ సెంటర్ అధినేత, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ సత్తి గౌతమ్ రెడ్డి, యశోద హాస్పిటల్ ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ తేతలి దశరథ రామారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అమలాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవికి వైసీపీ అభ్యర్థిగా దూడల వీరితాదేవి నామినేషన్

**పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో నామినేషన్ దాఖలు..**

**కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పినిపే శ్రీకాంత్, చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరులు**



అమలాపురం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : అమలాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) అభ్యర్థిగా దూడల వీరితాదేవి నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవికి పార్టీ తరఫున ఆమె నామినేషన్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, పార్టీ ప్రతినిధులు, పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు. అమలాపురం నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి డాక్టర్ పినిపే శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, అమలాపురం ఎన్నికల పరిశీలకులు కటకంశెట్టి ఆదిత్య, ఎస్ఈసీ మెంబర్ కుడుపూడి బాబు దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే అమలాపురం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ తిక్కిరెడ్డి వెంకటేష్, నవుంద్రు రమేష్ తదితరులు హాజరై నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అర్బన్ లోకల్ బాడీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు



**కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్**

కాకినాడ, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : కాకినాడ జిల్లాలో ఈ నెల 28.10.2026న నిర్వహించనున్న అర్బన్ లోకల్ బాడీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతోంది. పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం, తుని మున్సిపాలిటీలతో పాటు గొల్లప్రోలు, ఏలేశ్వరం నగర పంచాయతీల పరిధిలో ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎన్నికల బందోబస్తు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన ఏర్పాట్లను కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు.

**ఎలక్షన్ సెల్ సంప్రదింపు నంబర్: 9490619297**

ఎన్నికల సమయంలో ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు లేదా శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలు ఎదురైతే ప్రజలు ఎలక్షన్ సెల్‌ను సంప్రదించవచ్చు.

**CHANGE OF NAME**

I, **KOPPISETTY LEELA VENKATESH**
S/o Satya Srinivas,
D.No: 45-20-8,
gunaboyina Vari veedhi,
taditota,
Rajahmundry, East Godavari
PIN : 533101
I have Changed My Name
From: **KOPPTSETTY LEELA VENKATESH**
(Old Name)
To: **KOPPISETTY LEELA VENKATESH**
(New name) hence Forth I am being Called
**KOPPISETTY LEELA VENKATESH**
S/o Satya Srinivas, for all purposes.

# "చెప్పాం.. చేస్తున్నాం" ఇదే మా నినాదం

**అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన -అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి**



అనపర్తి, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా "చెప్పాం.. చేస్తున్నాం" కార్యక్రమాన్ని చేపట్టినట్లు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి ఐకమత్యంతో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. అనపర్తి శాసనసభ్యుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో "చెప్పాం.. చేస్తున్నాం" ప్రచార కరపత్రాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, కూటమి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2024 ఎన్నికల్లో ఏ విధంగా కూటమి ఐకమత్యంగా పనిచేసిందో, అదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా, కొన్ని రంగాల్లో హామీలకు మించి ప్రజలకు ప్రయోజనాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

**సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం**

సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం-2, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. తల్లికి వందనం పథకం కింద రెండు సంవత్సరాల్లో రూ.20,210 కోట్లు ఖర్చు చేసి 67.47 లక్షల మందికి సహాయం అందించినట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం ద్వారా ఇప్పటివరకు 100 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయని, దీపం-2 పథకం కింద 4.61 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులతో పాటు రహదారుల నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అనపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**పెద్దాపురం మహారాణి కళాశాలలో స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



పెద్దాపురం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : జిల్లాలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పెద్దాపురం మహారాణి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ సోమవారం వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. కళాశాల ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్.. రిసెప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతా ప్రమాణాలు, ప్రవేశ మార్గాలు, బారికేడింగ్ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సోమవారం నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా, పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ పారదర్శకంగా నిర్వహిం చేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

**ఎన్నికల నియమావళి అమలుపై ప్రత్యేక దృష్టి**

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన సాంకేతిక సదుపాయాలను సమకూర్చి, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పటిష్ఠంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రచార కార్యక్రమాలు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా, చట్టబద్ధంగా నిర్వహించాలని, ఓటర్లను ప్రభావితం చేసే అనుచిత చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ పరిశీలనలో పెద్దాపురం ఆర్డీవో పి. కృష్ణమూర్తి, జిల్లా పరిషత్ సీఈవో వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు, డీఎస్పీ తిలక్, రెవెన్యూ, పోలీసు, జిల్లా పరిషత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గండుగులపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక భేటీ

**నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి**

**గ్రాడ్యుయేట్ ఓటర్లను నేరుగా కలిసి పార్టీ విధానాలు వివరించాలి: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



దమ్మపేట, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : రాబోయే ఉమ్మడి ఖమ్మం--నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ, క్షేత్రస్థాయిలో చురుకైన పాత్ర పోషించాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొని ఎన్నికల కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రాధాన్యతతో కూడుకున్నవని, నాయకులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని పట్టణాలు, గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను గుర్తించి, వారితో ప్రత్యక్షంగా సంప్రదింపులు జరపాలని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వాస్తవ సమాచారాన్ని వివరించాలని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ సంస్థాగత వ్యవస్థను బలోపేతం చేసుకుంటూ ఎన్నికల కార్యాచరణను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో సమన్వయ లోపాలు తలెత్తకుండా పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, వర్కింగ్ కమిటీలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, ఇందిరమ్మ కమిటీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాలు, కిసాన్ సెల్, ఎన్ఎస్‌యూఐ, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పరస్పర సహకారంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి విభాగం తనకు కేటాయించిన బాధ్యతను నిర్వర్తిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా అమల్లో ఉన్న ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో, బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఎన్నికల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు.

# మాటిచ్చాం.. నెరవేరుస్తున్నాం!



**అమలాపురంలో 'చెప్పాం! చేస్తున్నాం!!' ప్రచార పత్రాల ద ఆవిష్కరణ**

**ఎన్డీఏ కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నల్లా శ్రీధర్ గెలుపు తథ్యం: ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు**

ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నాం.. ఎన్నికల నియమావళికి లోబడి ప్రచారం

అమలాపురం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 :తెలుగుదేశం--జనసేన--బీజేపీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పాలన సాగిస్తోందని అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు పునరుద్ఘాటించారు. 'మాటిచ్చాం.. నెరవేరుస్తున్నాం' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్న కూటమి ప్రభుత్వం, తాము ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. అమలాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో 'చెప్పాం! చేస్తున్నాం!!' ప్రచార పత్రాలను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు.

**కూటమి అభ్యర్థి గెలుపుపై ధీమా**

అమలాపురం మున్సిపల్ చైర్మన్ పదవికి ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న నల్లా శ్రీధర్ గెలుపు తథ్యమని ఎమ్మెల్యే ఆనందరావు ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో సానుకూల స్పందన ఉందని ఆయన పేర్కొన్నారు. కూటమి అభ్యర్థికి ప్రజల మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రచార పత్రాల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి ఉల్లంఘనలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు.'చెప్పాం! చేస్తున్నాం!!' ప్రచారం ద్వారా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును ప్రజలకు వివరించడమే లక్ష్యమని ఎమ్మెల్యే ఆనందరావు వెల్లడించారు.

## ఏలేశ్వరం మున్సిపల్ అభ్యర్థులకు బీ-ఫారాల అందజేత

**ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్**



ప్రత్తిపాడు, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో ఏలేశ్వరం మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి, కౌన్సిలర్ అభ్యర్థులకు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ బీ-ఫారాలను అందజేశారు. ఏలేశ్వరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సమక్షంలో అభ్యర్థులకు బీ-ఫారాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న పాలన, అభివృద్ధి కార్యక్రమాలపై తమ పార్టీ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఏలేశ్వరం మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులు ప్రజలతో మమేకమై, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ, ఏలేశ్వరం మున్సిపాలిటీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అభ్యర్థులందరూ సమష్టిగా పనిచేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## గోకవరం జడ్పీటీసీ అభ్యర్థిగా కన్నబాబు పేరు ఖరారు

**పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన సేవలకు గుర్తింపుగా అవకాశం కల్పించాం**

**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : గోకవరం జడ్పీటీసీ అభ్యర్థిగా తన పేరు ఖరారు చేసినందుకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, జగ్గంపేటలోని టీడీపీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్‌ను కన్నబాబు మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, గత ఎన్నికల సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ కన్నబాబు జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసి పార్టీకి అండగా నిలిచారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైనా పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఆయన సేవలను గుర్తించి మరోసారి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మండిగ గంగాధర్, రాజు చెరువు చైర్మన్ మండిగ బాలాజీ, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అల్లాడ అరుణ, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిబ్బ శ్రీను నాగమణి, మలిరెడ్డి బుల్లి కృష్ణ, కృష్ణునిపాలెం స్కూల్ చైర్మన్ అమరా దొర, మండల తెలుగు రైతు సెక్రటరీ బోలగుండ రాజారెడ్డి, గోకవరం మండల టీడీపీ మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు, కృష్ణునిపాలెం గ్రామ యువత అధ్యక్షుడు మేడిరాజు, గ్రామ ఐటీడీపీ చాంపియన్ మండిగ కోదండ, తలాటి శివబాబు తదితరులు పాల్గొన్నారు.

## సామర్లకోట, పెద్దాపురంలో టీడీపీ అభ్యర్థులకు బీ-ఫారాలు పంపిణీ

**మున్సిపల్ ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం -- జ్యోతుల నవీన్ పిలుపు**



పెద్దాపురం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : సామర్లకోట, పెద్దాపురం మున్సిపాలిటీలలో తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ బీ-ఫారాలు అందజేశారు. పెద్దాపురంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు బీ-ఫారాలపై సంతకాలు చేసి అందజేసిన జ్యోతుల నవీన్, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ అభ్యర్థులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా వ్యవహరించాలని జ్యోతుల నవీన్ పిలుపునిచ్చారు. అభ్యర్థులు ప్రజల మద్దతు పొందేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులు, మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ మేయర్ అభ్యర్థిగా నాకు అవకాశం కల్పించాలి

**40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది.. నా పేరును అధిష్టానం పరిశీలిస్తుందన్న నమ్మకం ఉంది**

**కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పాలి**

**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నక్కా శ్రీనగేష్**



రాజమహేంద్రవరం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబరు 19: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) మేయర్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం తనకు కల్పించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ నాయకుడు నక్కా శ్రీనగేష్ కోరారు. సుమారు 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన తన పేరును పార్టీ అధిష్టానం పరిశీలిస్తుందన్న నమ్మకం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వం తనకు అవకాశం కల్పిస్తే మేయర్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో నక్కా శ్రీనగేష్ మాట్లాడుతూ, 2002లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున మేయర్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం తనకు తృటిలో తప్పిపోయిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి రాజకీయాల్లో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు, పార్టీకి అందుబాటులో ఉంటున్నానని పేర్కొన్నారు. ప్రస్తుతం మరోసారి మేయర్ పదవికి పోటీ చేసే అవకాశం లభిస్తుందన్న ఆశతో ఉన్నట్లు చెప్పారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ మేయర్ పదవి ఎస్సీ జనరల్ కేటగిరీకి కేటాయించడంతో, తాను వైసీపీలో కొనసాగుతున్న నేపథ్యంలో పార్టీ అధిష్టానంలోని పెద్దలను కలిసి తనకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతున్నట్లు వెల్లడించారు. తన రాజకీయ అనుభవం, పార్టీ కోసం పనిచేసిన తీరును పరిగణనలోకి తీసుకుని నాయకత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ పెద్దలు తన అభ్యర్థిత్వం పట్ల సుముఖంగా ఉన్నారన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు. ప్రజలు తమ ఓటు హక్కును సరైన రీతిలో వినియోగించుకుని, పాలకుల పనితీరును అంచనా వేసి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఓటర్లు తమ తీర్పును వెల్లడించాలని ఆయన పేర్కొన్నారు. మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి ప్రాధాన్యం ఉంటుందని, తనకు అవకాశం లభిస్తుందన్న నమ్మకంతో ఉన్నానని నక్కా శ్రీనగేష్ తెలిపారు. పార్టీ నాయకత్వం తనకు బాధ్యత అప్పగిస్తే ఎన్నికల బరిలో నిలిచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు

# విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

**ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో నియమావళి ఉల్లంఘనలకు తావివ్వొద్దు**



తూర్పుగోదావరి జిల్లా, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఐపీఎస్ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు, మీడియా మిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ చేపట్టిన పనుల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**ఎన్నికల నియమావళిని పాటించాలి**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని తెలిపారు. ప్రజలు, రాజకీయ నాయకులు, సంబంధిత వర్గాలు ఎన్నికల నియమావళికి కట్టుబడి పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు.

# ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

**కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఐఏఎస్ అధికారి**

**ఎం.గౌతమితో భేటీ - పుష్పగుచ్ఛం అందజేసిన ఎస్పీ డి. నరసింహ కిషోర్**



రాజమహేంద్రవరం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఐపీఎస్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ ఎం. గౌతమి, ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో జనరల్ అబ్జర్వర్ పాత్ర కీలకమైనది. ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయడం ఎంతో ముఖ్యం. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ, ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్‌ను మర్యాదపూర్వకంగా కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం, ఎన్నికల నియమావళి అమలుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడం పోలీసు శాఖకు కీలకమైన బాధ్యతలు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా సంబంధిత శాఖల మధ్య సమన్వయం అవసరం. ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఐపీఎస్, ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ ఎం. గౌతమి, ఐఏఎస్ కి పుష్పగుచ్ఛం అందజేశారు.

# డ్రగ్స్ మాఫియాతో ద్వారంపూడికి లింకులు ఉన్నాయంటూ వనమాడి ఆరోపణలు!

**మాజీ ఎమ్మెల్యే అనుచరులు అప్రమత్తంగా ఉండాలి..**

**సంబంధం లేకపోయినా ఇరుక్కునే ప్రమాదం ఉందని హెచ్చరిక**



కాకినాడ, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : గంజాయి, డ్రగ్స్ మాఫియా వ్యవహారాలతో కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి సంబంధాలు ఉన్నాయని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే అనుచరులు అప్రమత్తంగా ఉండాలని, ఈ వ్యవహారాలతో తమకు ఎలాంటి సంబంధం లేకపోయినా అనవసరంగా ఇబ్బందుల్లో చిక్కుకునే ప్రమాదం ఉందని ఆయన సూచించారు. సోమవారం కాకినాడలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వనమాడి ఈ ఆరోపణలు చేశారు. 2021 నుంచే ద్వారంపూడికి గంజాయి, డ్రగ్స్ మాఫియా వ్యవహారాలతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ద్వారంపూడి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సుమారు నెల రోజుల పాటు ఎక్కడికి వెళ్లారో ఎవరికీ తెలియకుండా ఉన్నారని పేర్కొన్నారు. అప్పట్లో తాము వివిధ కోణాల్లో విచారణ జరపగా, ఆఫ్రికా ఖండంలోని ఐవరీ కోస్ట్‌లో డ్రగ్స్ వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే విషయం తెలిసిందని నాడు తాను వెల్లడించినట్లు గుర్తుచేశారు. అలాగే, ద్వారంపూడి ముఖ్య అనుచరుడిగా పేర్కొన్న వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ రోకళ్ల సత్యనారాయణ డ్రగ్స్ తరలిస్తుండగా కేరళలోని విమానాశ్రయంలో పట్టుబడ్డారని వనమాడి ఆరోపించారు. ఈ పరిణామాలను ప్రస్తావిస్తూ మాజీ ఎమ్మెల్యే అనుచరులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు తావులేకుండా విస్తృత తనిఖీలు

**జిల్లావ్యాప్తంగా 10 ఎఫ్ఎస్‌టీలు, 15 ఎంసీసీ, 10 ఎస్ఎస్‌టీ బృందాలతో నిఘా**



రాజమహేంద్రవరం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు తావులేకుండా తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పట్టణ స్థానిక సంస్థల నామినేషన్ల ప్రక్రియ పూర్తికాగా, ఈ నెల 21 నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానున్న నేపథ్యంలో తనిఖీలను ముమ్మరం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల నియమావళి అమలును పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలను అరికట్టేందుకు 10 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు (ఎఫ్ఎస్‌టీ), 15 మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) బృందాలు, 10 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు (ఎస్ఎస్‌టీ) నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీ జరగకుండా, ఎన్నికల నిబంధనలకు విరుద్ధమైన కార్యకలాపాలను అడ్డుకునేలా చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా కొవ్వూరు పరిధిలోని గామన్ బ్రిడ్జి వద్ద ఎస్ఎస్‌టీ-2 బృందం తనిఖీలు నిర్వహించింది. ఈ బృందంలో పి. కృష్ణవేణి, హెడ్ కానిస్టేబుల్ కె. గోపి, వీడియోగ్రాఫర్ కె. వినాయక రాజా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే ఎఫ్ఎస్‌టీ-2 బృందంలో అధికారి ఎస్కే మదర్ సాహెబ్, వీడియోగ్రాఫర్ రాజా, పోలీస్ కానిస్టేబుల్ బాబూరావు తనిఖీల్లో పాల్గొంటున్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని, ఉల్లంఘనలకు పాల్పడకుండా సహకరించాలని అధికారులు సూచిస్తున్నారు.

# స్కేటింగ్‌లో పతకాల పంట.. జిల్లాస్థాయి పోటీల్లో రివర్ రింగ్ అకాడమీ సత్తా

**విజేతలను అభినందించిన కమిషనర్ రాహుల్ మీనా, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితర ప్రముఖులు**



రాజమహేంద్రవరం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : జిల్లాస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో రాజమహేంద్రవరం నగరానికి చెందిన రివర్ రింగ్ రోలర్ స్కేటింగ్ అకాడమీ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. కాకినాడలోని వైఎస్సార్ ప్రాంగణంలో అక్టోబర్ 16, 17, 18 తేదీల్లో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో మొత్తం 22 పతకాలు సాధించి విజయదుందుభి మోగించారు. ఇందులో నాలుగు స్వర్ణాలు, 12 రజతాలు, ఆరు కాంస్య పతకాలు ఉన్నాయి. చిన్న వయస్సు నుంచే క్రీడల్లో ప్రతిభ చాటుతున్న విద్యార్థులు అకాడమీకి, నగరానికి మంచి గుర్తింపు తీసుకొచ్చారు. ఇన్‌లైన్ విభాగంలోని 4--6 ఏళ్ల కేటగిరీలో నదిగట్ల దేవ్ అంకిత్ రెండు కాంస్య పతకాలు సాధించాడు. 10--12 ఏళ్ల విభాగంలో ఈటూరి హర్ష వెంకట భరద్వాజ్ శర్మ రెండు స్వర్ణాలు, ఒక రజత పతకంతో సత్తా చాటాడు. 12--15 ఏళ్ల విభాగంలో షేక్ తాషీన్ రెండు కాంస్య పతకాలు గెలుచుకున్నాడు. క్వాడ్ విభాగంలో 4--6 ఏళ్ల కేటగిరీలో వడ్డీ అర్పిత రెండు రజత పతకాలు సాధించగా, 8--10 ఏళ్ల విభాగంలో మడకం రితిక్ దొర ఒక రజత పతకం కైవసం చేసుకున్నాడు. 10--12 ఏళ్ల విభాగంలో హేమాద్రి బొట్ల సహస్రదీపిక ఒక రజతం, రెండు కాంస్య పతకాలు సాధించగా, దూబే కావ్య సింగ్ ఒక రజత పతకాన్ని గెలుచుకుంది. 12--15 ఏళ్ల విభాగంలో ఉంగరాల హారిన రెండు స్వర్ణాలు, ఒక రజత పతకం సాధించి ఆకట్టుకుంది. 15--18 ఏళ్ల విభాగంలో నెల్లూరి నిఖిల్ ఈశ్వర్ రెండు రజత పతకాలు గెలుచుకోగా, 18 ఏళ్లు పైబడిన విభాగంలో కెల్లా లక్ష్మణ్ మూడు రజత పతకాలు సాధించాడు. పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, అకాడమీ అధ్యక్షుడు పరిమి వాసురాజు, మాజీ కార్పొరేటర్ కంటిపూడి శ్రీనివాస్, కంటిపూడి పద్మావతి అభినందించారు. క్రీడాకారులు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి రాష్ట్రస్థాయి పోటీల్లోనూ మరిన్ని పతకాలు సాధించేలా శిక్షణ అందించాలని కోచ్ కెల్లా లక్ష్మణ్‌కు సూచించారు. విద్యార్థులు సాధించిన విజయాల పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులను విజయపథంలో నడిపించేందుకు కృషి చేసిన కోచ్ కెల్లా లక్ష్మణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. రివర్ రింగ్ రోలర్ స్కేటింగ్ అకాడమీ క్రీడాకారుల విజయాలతో రాజమహేంద్రవరం నగరానికి క్రీడారంగంలో ప్రత్యేక గుర్తింపు లభించిందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# జిల్లాలో పగడ్బందీగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

**21 నుంచి నామినేషన్ల స్వీకరణ.. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట భద్రత - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**




కాకినాడ, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, స్థానిక సంస్థల ఎన్నికల వ్యయ పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల వ్యయ పరిశీలకులు గరుడ్ సంకేత్ సునీల్, సంబంధిత అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారులకు సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, కాకినాడ జిల్లాలో జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల కోసం ఆయా మండల కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

# కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి

**టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు కుడుపూడి సత్తిబాబు, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పిలుపు**



రేఖపల్లి, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ (టీడీపీ), జనసేన, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో, ఐకమత్యంతో పనిచేయాలని పోలవరం జిల్లా పార్టీ పరిశీలకులు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పిలుపునిచ్చారు. వీఆర్ పురం మండలం రేఖపల్లి గ్రామంలో కూటమి నాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని, రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కుడుపూడి సత్తిబాబు, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ కూటమిలోని ప్రతి పార్టీ అభ్యర్థి విజయానికి మిగిలిన భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలు పూర్తి సహకారం అందించాలని సూచించారు. వ్యక్తిగత అభిప్రాయాలు, విభేదాలకు తావివ్వకుండా కూటమి ఐక్యతను కాపాడుతూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సమష్టి కృషి, పరస్పర సహకారం, క్రమశిక్షణతో కూడిన కార్యాచరణ విజయానికి కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్, వంతల రాజేశ్వరి, కేవీవీ సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు బుర్ర నరేష్, జనసేన నాయకుడు ములకల సాయి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుల్లి కొండల దొర, బీజేపీ నాయకులు ముత్యాల రాంబాబు, మల్లికార్జునరావుతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై నిఘా.. ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు

**ఫిర్యాదుల పరిష్కారానికి రెండు షిఫ్టుల్లో సిబ్బంది నియామకం**

**జిల్లా ఎన్నికల అధికారి కె. దినేష్ కుమార్ వెల్లడి**



రంపచోడవరం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంతోపాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు పోలవరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె. దినేష్ కుమార్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ప్రజల నుంచి అందే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు జిల్లా, మండల స్థాయిల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేయడంతోపాటు, ఎన్నికల సమయంలో చోటుచేసుకునే నియమావళి ఉల్లంఘనలు, ఇతర సమస్యలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్, జిల్లా పరిషత్ కార్యాలయంతోపాటు మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లలో విధుల నిర్వహణకు సిబ్బందిని రెండు షిఫ్టుల్లో నియమించినట్లు వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి, సంబంధిత ల దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకునేలా నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

# శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం సహాయ కమిషనర్‌గా కే.లలిత బాధ్యతల స్వీకరణ

**తిమ్మరాజుపాలెం ఆలయ కార్యనిర్వహణాధికారిణిగా బాధ్యతలు చేపట్టిన లలిత**

**కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ దేవులపల్లి రవి శంకర్, ఆలయ సిబ్బంది**







నిడదవోలు, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకోట సత్తెమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారిణిగా కే. లలిత నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో కార్యక్రమం నిర్వహించగా, దేవస్థాన ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ దేవులపల్లి రవి శంకర్‌తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం స్థానిక భక్తులకు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది. ఈ దేవస్థానం నిర్వహణలో భాగంగా సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారిణిగా కే. లలిత బాధ్యతలు స్వీకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా దేవస్థాన పరిపాలన, ఆలయ నిర్వహణ, భక్తులకు అందించే సేవలు, ఆలయంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు వంటి అంశాల్లో అధికారిణి బాధ్యతలు కీలకంగా ఉండనున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడం, దేవస్థాన కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలు ఆలయ పరిపాలనలో ముఖ్యమైనవిగా నిలుస్తాయి. బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ దేవులపల్లి రవి శంకర్, ఆలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థాన సంప్రదాయాలు, పరిపాలనా విధానాలు, భక్తులకు అందించే సేవలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడంలో అధికారిణి పాత్ర కీలకం కానుంది. శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం అభివృద్ధి, ఆలయ నిర్వహణలో సమర్థవంతమైన చర్యలు, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత లభిస్తుందని భక్తులు ఆశిస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా విస్తృత తనిఖీలు

**వాహనాలు, లాడ్జిలు, హోటళ్లలో పోలీసుల ప్రత్యేక నిఘా**

**ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు**





రాజమహేంద్రవరం, నా అన్వేషణ, నా నిఘా ప్రతినిధి, అక్టోబర్ 19 : స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వాహనాలు, లాడ్జిలు, హోటళ్లలో తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లు, అనుమానాస్పద ప్రాంతాల్లో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. లాడ్జిలు, హోటళ్లలో తనిఖీలు నిర్వహిస్తూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం, ఓటర్లను ప్రలోభపరిచే ఇతర వస్తువుల రవాణాను అరికట్టేందుకు ముందస్తు భద్రతా చర్యలు చేపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళికి ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా, అక్రమ నగదు, మద్యం లేదా ఇతర ప్రలోభపరిచే వస్తువుల రవాణాకు పాల్పడినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసులు హెచ్చరించారు.

## పేరు మార్పు ప్రకటన
## NAME CHANGE

నేను **KOPPISETTY LEELA VENKATESH,**
తండ్రి పేరు: **SATYA SRINIVAS,**
నివాసం: D.No. 45-20-8,
గుణబోయిన వారి వీధి, తాడితోట,
రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా – 533101.

ఇంతకుముందు నా పేరు **KOPPTSETTY LEELA VENKATESH** గా ఉండగా, ప్రస్తుతం నా పేరును **KOPPISETTY LEELA VENKATESH** గా మార్చుకున్నాను.

ఇకపై అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర మరియు ఇతర చట్టబద్ధమైన అవసరాల కోసం నా కొత్త పేరు **KOPPISETTY LEELA VENKATESH** గా పరిగణించవలసిందిగా తెలియజేస్తున్నాను.

| | |
|---|---|
| పాత పేరు : | KOPPTSETTY LEELA VENKATESH |
| కొత్త పేరు : | KOPPISETTY LEELA VENKATESH |

ఇట్లు,
**KOPPISETTY LEELA VENKATESH**
D.No. 45-20-8, గుణబోయిన వారి వీధి, తాడితోట,
రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా – 533101.

Edited, Printed, Published & Owned by **Penke Srinivas** Printed at Rainbow Printers, Dr.No. 6-84, Saibaba Puntha Road, Hukumpeta, Rajamahendravara Rural, East Godavari District - 533 107, Andhra Pradesh Published at Dr.No. 3-17, Pallakadiyam (V), Rajanagaram Mandal, East Godavari District - 533 294, Andhra Pradesh. **Editor : Penke Srinivas, RNI No. APTEL/25/A2421** Cell : 9032950930, Email : n9newschannel2021@gmail.com